బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తం నాయక్

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

అడవుల సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలి

జన్నారం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): అడవుల సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని ఎఫ్‌బీవో లాల్‌బాయి అన్నారు. శుక్రవారం అటవీ డివిజన్‌లోని జింకల పునరావాస కేంద్రం, బట్టర్‌ఫ్లై గార్డెన్, గోండుగూడ బేస్ క్యాంపుల్లో రోటిగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పర్యటించారు. వారికి వృక్షాలు, వన్య ప్రాణులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పెంచాలన్నారు. వన్య ప్రాణులను కాపాడడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు ఉపాధ్యాయులు, విద్యార్థులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

కోటపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో కోటపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిజ్ఞాస సంచార ప్రయోగశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయోగశాల నిర్వహకులు లక్ష్మణ్, సంపత్‌లు విద్యార్థులకు మానవ శరీర నిర్మాణం, జీర్ణాశయం, అస్థిపంజరం, రసాయనిక చర్యల గురించి వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



- జిల్లాలో పెరుగుతున్న ఆత్మహత్యలు
- కుటుంబ కలహాలతో మనస్తాపం
- ఆర్థిక ఇబ్బందులు, ప్రేమ విఫలమై...
- జిల్లాలో నెల రోజుల్లో 20 మంది బలవన్మరణాలు

క్షణికావేశం తీరని శోకం..

బెల్లంపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కుటుంబ సమస్యలు... ఆర్థిక ఇబ్బందులు... అనారోగ్య సమస్యలు... ప్రేమ విఫలమైందని...స్టాక్ మార్కెట్‌లో నష్టం వచ్చిందని.. ఇలా రకరకాల కారణాలతో మనస్తాపంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విలువైన జీవితాలను విషాదంగా ముగిస్తున్నారు.. సమస్య ఏదైనా చావే పరిష్కార మని ఆలోచిస్తూ నెల రోజుల వ్యవధిలో 20 మందికి పైగా ఆత్మహత్యకు పాల్పడ్డారు.

ఆత్మహత్యలకు కారణాలెన్నో...

చదువును ఒత్తిడిగా భావించి చిన్న వయస్సులోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు కలకలం రేపుతున్నాయి. ఒత్తిడిని తట్టుకోలేక పరీక్షలకు ముందు, ఫలితాల తర్వాత ఆత్మహత్యలకు పాల్పడుతూ బంగారు జీవితాన్ని ముగించి తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నారు. ర్యాంకుల లక్ష్యంతో కొన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఫలితంగా విద్యార్థులపై మానసిక ఒత్తిడి తీవ్రమవుతుంది. తల్లిదండ్రులు సైతం చదువు పై ఒత్తిడి తెస్తుండడం, ఒత్తిడిని తట్టుకోలేక ఆందోళన చెంది పరీక్షలు సరిగ్గా రాయలేక ఆత్మహత్యలకు పాల్ప డుతున్నారు.

భార్య భర్తలు, తల్లిదండ్రులు కొడుకుల మధ్య గొడవలు, వివాహేతర సంబంధాలతో క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. మరికొందరైతే తండ్రి కొడుక్కు డబ్బులు ఇవ్వడం లేదని, బర్త్ డే పార్టీలు నిర్వహించడం లేదని, బైక్ కొనివ్వడం లేదని ఆత్మహ త్యలకు పాల్ప డుతున్నారు. గతంలో ఉమ్మడి కుటుం బాలు ఉన్న నేపథ్యంలో ఒకరి బాధలు ఒకరికి చెప్పుకునే అవకాశం ఉండేది. ప్రస్తుతం ఎవరికి వారే ఉండడంతో అధైర్యంతో ఆత్మహత్యలకు దారి తీస్తుంది. చదువుకునే వయస్సులోనే ప్రేమ పేరుతో తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

మిగతా 7వ పేజీలో..

ఇటీవల జిల్లాలో జరిగిన ఘటనలు కొన్ని...

- బెల్లంపల్లి పట్టణానికి చెందిన యువతి పట్టణానికి చెందిన యువకుడిని ప్రేమించింది. ప్రియుడు పెళ్లికి నిరాకరించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది.
- మంచిర్యాల జిల్లా కేంద్రంలో జీవితంలో స్థిర పడకముందే ఓ యువతి, యువకుడు ప్రేమించుకున్నారు. ఈ విషయం వారి తల్లిదండ్రులకు తెలపడంతో ఉద్యోగం, వ్యాపారం ఏది లేనిది పెళ్లి చేసుకుని ఎలా పోషిస్తావని పెళ్లికి నిరాకరించడంతో యువతీ, యువకుడు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.
- మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జాఫర్ నగర్‌కు చెందిన ఓ 7వతరగతి విద్యార్థి పాఠశా లలో ఉపాధ్యాయులు చదవాలని ఒత్తిడికి గురి చేస్తున్నారని ఇంటికి వచ్చి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లాలో కలకలం రేపింది.
- తాండూర్ మండలంలోని కాసిపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో లక్షల రూపాయలు అప్పుచేసి పెట్టుబడి పెట్టాడు. నష్టం రావడంతో అప్పులు చెల్లించకపోవడంతో తండ్రి, తల్లి, చెల్లెలుతో కలిసి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.
- మంచిర్యాల పట్టణంలోని గోపాల్‌వాడకు చెందిన వివాహిత లోన్‌యాప్ సంస్థ ద్వారా డబ్బులు తీసుకుంది. యాప్ నిర్వాహకులు అధిక వడ్డీతో డబ్బులు కట్టాలని వేధించడంతో ఆత్మహత్యకు పాల్పడింది.
- నస్పూర్‌కు చెందిన యువకుడు లోన్ యాప్‌ద్వారా రుణం తీసుకున్నాడు. వచ్చిన డబ్బులు స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్‌లో పెట్టాడు. నష్టాలు రావడంతో అప్పులు చెల్లించకపోవడంతో సెల్ఫీ వీడియో తీసుకుని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

శీతాకాలం.. ఆకు కూరలు మేలు

- ఈ సీజన్‌లో విటమిన్ సీ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి
- సూప్‌లకు స్థానం కల్పించాలంటున్న పోషకాహార నిపుణులు

6



స్టేజ్ ఆర్టిస్ట్ నుంచి బుల్లితెర దాకా..

- నటనతో ఆకట్టుకుంటున్న గౌరీష్
- పలువురు నుంచి ప్రశంసలు, అవార్డులు

7



గౌరీష్‌ను అభినందిస్తున్న నటుడు తనికెళ్ల భరణి

గ్రూప్ 2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ కుమార్ దీపక్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్‌దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రూప్ 2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీసీపీ భాస్కర్, అదనపు డీసీపీ రాజులతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్ష నిర్వహణకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 14,951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ మోతిలాల్, పోలీసు నోడల్ అధికారి ఏఆర్ ఏసీపీ సుందర్, రీజియన్ కోఆర్డినేటర్‌గా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్‌రెడ్డిలను నియమించామన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. తాగునీరు, మూత్రశాలలు, విద్యుత్, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ నెల 15న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2, ఈ నెల 16న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 3, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 4 పరీక్షలు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్, ఒరిజినల్ గుర్తింపు కార్డుతో హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులు ఒక రోజు ముందుగానే పరీక్ష కేంద్రాలను పరిశీలించుకోవాలని సూచించారు. డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వేయాలన్నారు.

ఇసుక తరలింపునకు ప్రత్యేక చర్యలు

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గృహావసరాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ఇసుక తరలింపునకు ప్రత్యేక చర్యలు తీసుకొంటామని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రీచ్‌ల నుంచి మరింత ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేంపల్లి, వేలాల ఇసుక రీచ్‌లకు పర్యావరణ అనుమతి తీసుకోవాలని, రీచ్ నిర్వహణకు ఇసుక నిల్వల భౌతిక అంచనా నివేదికల రూపకల్పనపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రీచ్‌లలో సిరిటేషన్ చేయాలన్నారు. ఆర్డీవో శ్రీనివాసరావు, డీపీవో వెంకటేశ్వర్‌రావు, రోడ్లు భవనాలు, రెవెన్యూ,భూగర్భ జల శాఖ అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ మోతిలాల్

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను

సమర్థవంతంగా నిర్వహించాలి



ముల్కల్లలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

హాజీపూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం ముల్కల్ల, గుడిపేట గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసు కున్న దరఖాస్తుదారుల వివరాలను ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గుడిపేటలో నిర్మాణంలో ఉన్న కేంద్రీయ విద్యాలయం పాఠశాల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ శ్రీనివాస్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నస్పూర్, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను అధికార యంత్రాంగం సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్ మున్సిపాలిటీలోని 22, 24 వార్డుల్లో కలెక్టర్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేయడానికి సర్వే చేస్తున్నామన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.

బెల్లంపల్లి, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 1వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. సిబ్బంది వచ్చినప్పుడు ఇంటి స్థలం ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు చూపించాలన్నారు. కౌన్సిలర్ సూరం సంగీతబానేష్, కమిషనర్ శ్రీనివాస్, వార్డు సభ్యుడు రవి,ప్రజలుపాల్గొన్నారు.



'చలి'కాలం చదువులు

ఆరుబయట ఎండలో పాఠ్యాంశాల బోధన

రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతోంది... ఉదయం 9 గంటల వరకు చలి తగ్గడం లేదు... దీంతో ప్రజలు వణికిపోతున్నారు. విధులకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు గజగజ వణుకుతున్నారు... పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు తరగతి గదిలో ఎండ రాకపోవడంతో మరింత ఇబ్బందులు పడుతున్నారు... దీంతో తరగతిలో గదిలో ఉండలేక ఆరుబయట ఎండలో కూర్చుని చదువుకుంటున్నారు.. దండేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో ఆరో తరగతి విద్యార్థులు ఆరు బయట ఎండలో కూర్చొని పాఠాలు వింటున్నారు. - దండేపల్లి

ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో యాదయ్య

దండేపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆహార నాణ్యతలో విద్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి యాదయ్య ఆదేశించారు. శుక్రవారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి వంటశాల గదులు, కూరగాయల నిల్వ వంట సామగ్రిని పరిశీలించారు. భోజనం నాణ్యతగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సరుకులు, కూరగాయలు నాణ్యతగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని డీఈవో ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల ప్రతిభను ఆయన పరిశీలించారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగా నాణ్యతతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆరోగ్య కార్యక్రమాల అమలు లక్ష్యాలను పూర్తి చేయాలి



వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్

గర్మిళ్ల, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల అమలు లక్ష్యాలను పూర్తి చేయాలని డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ సూచించారు. శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయని, వాటి వివరాలను రెండు రోజుల్లో తెలియజేయాలని సూచించారు. శిశు సంరక్షణ టీకాలను వంద శాతం చేయాలని, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఎక్స్‌పైరీ తేదీకి దగ్గరున్న మందులను తీసి వేయాలని, ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించారు. వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. డాక్టర్ సుధాకర్‌నాయక్, ఉప వైద్యాధికారి ప్రశాంతి, డీపీవో నాందేవ్, మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, డాక్టర్లు మానస, సుచరిత, రమేష్, కిరణ్, లక్ష్మణ్, అవినాష్, సంపత్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



శిబిరంలో కూర్చున్న ఉద్యోగులకు మద్దతు పలుకుతున్న నరేందర్‌రెడ్డి

నస్పూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాల్గవ రోజుకు చేరుకుంది. తమ డిమాండ్లను సాధించుకునే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఎస్ఎస్ఏ- జేఏసీ జిల్లా అధ్యక్షురాలు సుమలత, కార్యదర్శి రాజన్నలు ప్రకటించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని పండిత పరిషత్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ చారి, వేణుగోపాల్, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జయ కృష్ణ, కుమార్‌లు సందర్శించి మద్దతు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఆశావాహ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, ఉపాధ్యాయ సంఘ నేత ఇన్నారెడ్డి మద్దతు తెలిపారు.

సబ్సిడీ వరి విత్తనాలు పంపిణీ

భీమారం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా కూనారం సన్నాలు, సర్టిఫైడ్ సన్న గింజ వరి విత్తనాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు శుక్రవారం మండల వ్యవసాయాధికారి సుధాకర్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ విత్తనాల పంట కాల వ్యవధి 125 రోజులు, ఎకరానికి 25 కిలోల విత్తనం సరిపోతుందన్నారు. ఇది అగ్గి తెగులు, ఆకు ఎండు తెగులును సమర్థవంతంగా తట్టుకుంటుందని తెలిపారు. కావాల్సిన రైతులు రైతువేదిక వద్ద సంప్రదించాలన్నారు. 15 కిలోల బస్తా రూ.303కు అందిస్తామన్నారు.

అటవీ రేంజ్ కార్యాలయాల సామగ్రి జప్తు

జన్నారం/దండేపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జన్నారం, దండేపల్లి మండలంలోని అటవీ డివిజన్ కార్యాలయాల ఫర్నీచర్‌ను శుక్రవారం జప్తు చేశారు. బియ్యాల లింగయ్య 30 ఏళ్లుగా జన్నారం, తాళ్ళపేట అటవీ రేంజ్ కార్యాలయాల్లో దినసరి కార్మికుడిగా పని చేశాడు. 2016లో లింగన్నను అధికారులు ఉద్యోగం నుంచి తొలగించారు. దీంతో అతను పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లేబరు కోర్టును ఆశ్రయించగా 18 జూన్ 2024లో విధుల్లోకి తీసుకోవాలని డివిజన్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ విధుల్లోకి తీసుకోకపోవడంతో సెప్టెంబరులో మళ్లీ కోర్టును ఆశ్రయించాడు. కేసు విచారించిన న్యాయాధికారి అటవీ రేంజ్ ఫర్నీచర్ జప్తు చేయాలని శుక్రవారం లక్సెట్టిపేట కోర్టును ఆదేశించింది. అధికారులు శనివారం నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించలేదు. దీంతో శుక్రవారం కోర్టు అధికారులు ఎండీ యూసుఫ్, సాయికుమార్, సంధ్యారాణిలు కార్యాలయాల్లో ఉన్న ఫర్నీచర్, టేబుళ్లు, కుర్చీలు, కంప్యూటర్లు, బీరువాలు, జీపు, ఇతర సామగ్రిని సీజ్ చేసి లక్సెట్టిపేట కోర్టుకు తరలించారు. ఈ విషయమై అటవీ అధికారులను అడుగగా దీనిపై హైకోర్టులో అప్పీలుకు వెళతామని పేర్కొన్నారు.



అటవీశాఖ కార్యాలయంలో ఫర్నీచర్‌ను సీజ్ చేస్తున్న కోర్టు సిబ్బంది

క్రైం కార్నర్

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జన్నారం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఇందన్‌పల్లి రేంజ్‌లోని మొర్రిగూడ వాగు, కలమడుగు గోదావరి నుంచి ధర్మారం వైపు తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టు కున్నట్లు ఎఫ్ఆర్‌వో కారం శ్రీనివాస్ తెలిపారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసి రేంజ్ కార్యాలయానికి తరలించామన్నారు. ఎవ రైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

భీమారం, (ఆంధ్రజ్యోతి): నర్సింగాపూర్ పెద్ద వాగు నుంచి అక్ర మంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోతన్‌పల్లి వద్ద శుక్రవారం పట్టుకున్నట్లు డిప్యూటీ రేంజర్ ప్రభాకర్ తెలిపారు. అందిన పక్కా సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు చెప్పారు. బూర్గుపల్లి ఎఫ్‌బీవో అండతో ఆమె భర్త ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు గ్రామ స్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసి చెన్నూరు రేంజ్ కార్యాలయానికి తరలించారు. డిప్యూటీ రేం జర్‌తోపాటు ఎఫ్ఎస్‌వో విజయలక్ష్మి ఉన్నారు.

బుగ్గ ఆలయంలో హుండీ చోరీ

బెల్లంపల్లిరూరల్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్నాల బుగ్గ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు హుండీని దొంగ లించినట్లు తాళ్లగురిజాల ఎస్ఐ రమేష్ తెలిపారు. గురువారం ఉద యం ఆలయం తలుపులు తెరవగా హుండీ చోరీకి గురైనట్లు పూజారీ గుర్తించాడని, ఆలయ ఈవో బాపిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తల్లీ, కొడుకు అదృశ్యం



కొడుకుతో అనూష

వేమనపల్లి, డిసెంబరు 13 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని క్యాతనపల్లి గ్రామానికి చెందిన పెరగాని అనూష రెండుసంవత్సరాల కొడుకు సుశాంత్‌తో కలిసి అదృశ్యమైనట్లు నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ తెలిపారు. గత నెల 28న అర్ధరాత్రి బ్యాగులో బట్టలు సర్దు కుని ఇంటి నుంచి బయలు దేరిందని తెలిపారు. మళ్లీ తిరిగి ఇంటికి రాక పోవడంతో బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ దొరక లేదన్నారు. అనూష సోదరి స్రవంతి శుక్రవా రం ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెరువులో పడి మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

నెన్నెల, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నందులపల్లి గ్రామానికి చెందిన పాకాల భీమేష్ (46) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. మతిస్థిమితం లేని భీమేష్ ఈ నెల 11న రాత్రి ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం ఉదయం బొక్కలవాగు చెరువులో శవమై కనిపించాడు. అటుగా వెళ్లిన గ్రామస్థులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. భీమేష్ కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి కాలు జారి చెరువులో పడి మృతి చెందినట్లు భావిస్తున్నారు. మృతుడి కొడుకు శ్రావణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రసాద్ తెలిపారు.

బైక్, స్కూటీ ఢీ: చిన్నారి మృతి



మృతి చెందిన విపాసన

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాలే గూడ గ్రామసమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డుప్రమాదంలో విపాసన(8) అనే చిన్నారి మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. జన్కాపూర్ చెం దిన మహేష్ స్కూటీపై మేనకోడలు విపాసనను వెంటబెట్టుకొని ఇప్పల్‌నవేగాం గ్రామసమీపంలోని చేనుకు వెళ్లాడు. తిరిగి ఆసిఫాబాద్‌కు వస్తుండగా సాలేగూడ గ్రామానికి చెం దిన విజయ్‌కుమార్ మోటార్‌సైకిల్‌పై ఆసిఫాబాద్ నుంచి సాలే గూడకు రాంగ్‌రూట్‌లో వచ్చి ఢీకొట్టాడు. దీంతో ముగ్గురికి తీవ్రగాయా లయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనం తరం వీరిని మంచిర్యాలకు రిఫర్ చేశారు. మంచిర్యాలలో వైద్యులు పరిశీలించి బాలిక మృతిచెందినట్లు తెలిపారు. బాలిక తండ్రి జ్ఞానేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి



వెంకన్న (ఫైల్)

భీమిని, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటాపూర్ మాజీ సర్పంచు దారిశెట్టి వెంకన్న (78) శుక్ర వారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. వెంకటాపూర్ గ్రామానికి రెండు సార్లు సర్పం చ్‌గా పనిచేశారు. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాయకులు నర్సింగా రావు, భీమిని, కన్నెపల్లి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రామాం జనేయులు, ఎల్లాగౌడ్, శ్రీనివాస్‌లు కుటుంబసభ్యులను పరామర్శించారు.

పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

వాంకిడి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర నుంచి అక్ర మంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం పట్టుకున్న ట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ వైపు టీఎస్20టీ 6061నంబరుగల పికప్ వాహనంలో 8 పశువులు తరలి స్తున్నారన్న సమాచారంతో మండల కేంద్రంలోని లంజన్‌వీరా ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా పట్టుకున్నామన్నారు. పశువులకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో రవాణా చేస్తున్న వ్యాపారి మొహమ్మద్ మోహినుద్దిన్ అలీ(26) ఆదె సోనే రావు, రియాజ్‌ఖురేశిపై కేసునమోదు చేసినట్లు తెలి పారు. పశు వులను కాగజ్‌నగర్ గోశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

బెల్లంపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్ వద్ద శుక్రవా రం అక్రమంగా తరలిస్తున్న 4.9 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టు కున్నట్లు టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఎండీ జమీల్ వాహనంలో బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని జమీల్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అసభ్యంగా ప్రవర్తించిన యువకుడి అరెస్టు

జమ్మికుంట, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ యువకుడు శుక్రవారం రాత్రి మహిళలతో అస భ్యంగా ప్రవర్తించాడు. మంచిర్యాలకు చెందిన భోగి అఖిల్ బాబాయ్ కుమార్తె ఎంగేజ్‌మెంట్ కోసం జమ్మికుంటకు వచ్చాడు. ఒంటిపై దుస్తులు లేకుండా జమ్మికుంట బస్టాండ్ వద్ద యువతులు, మహిళల వద్దకు వచ్చి వీరంగం సృష్టించాడు. యువకుడి ఆగడాలతో విసుగు చెందిన ప్రయాణికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగిం చారు. పోలీసులు యువకుడిని స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.

మహాసభల పోస్టర్ల విడుదల

హాజీపూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): దొనబండ ఉన్నత పాఠ శాలలో యుఎస్ఎఫ్ఐ ఆలిండియా మహాసభల పోస్టర్లను శుక్రవారం జిల్లా అధ్యక్షుడు చెవుటు మల్లేష్ విడుదల చేశారు. ఆయన మాట్లాడు తూ ఈనెల 14, 15 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో నిర్వహించే మహాసభల్లో విద్యార్థులు, నాయకులు, ప్రజలు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్పీల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

బెల్లంపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆర్పీల సమస్యలను పరి ష్కరించాలని శుక్రవారం హైద్రాబాద్ ఇందిరాపార్కు ఎదుట ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు అరుణ ఆధ్వర్యంలో ఆర్పీలు ధర్నా నిర్వ హించారు. ఏడు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని పేర్కొ న్నారు. పీఆర్‌సీ అమలు చేయాలని, రూ.20 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న ఆర్పీలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

శీతాకాలం.. ఆకు కూరలు మేలు

- సరిగా తినండి.. ఆరోగ్యంగా ఉండడి
- ఈ సీజన్‌లో విటమిన్ సీ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి
- బాదం లాంటి గింజలు ఆరోగ్యానికి మంచివి
- సూప్‌లకు స్థానం కల్పించాలంటున్న పోషకాహార నిపుణులు



బెజ్జూరు, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): సాధారణం గా శీతాకాలంలో చాలా మందికి ఆకలి మందగిస్తుం టుంది. మసాలాలు ఉండే వంటకాలను తీసుకోవడా నికి ఎక్కువ మంది ఆసక్తి చూపుతుంటారు. కానీ శీ తాకాలంలో ఆరోగ్యం మెరుగుపడాలంటే కూరగాయ లు, ఆకుకూరరలతో పాటుగా సూప్‌లు, పెరుగు, సీజ నల్ పండ్లు లాంటివి ఎక్కువగా తీసుకోవాలని పోష కాహార నిపుణులు చెబుతున్నారు. మసాలాలు, వే యించిన ఆహారానికి దూరంగా ఉండాలని అంటున్నా రు. ఉదయం అల్పాహారంగా జావ లేదా పాయసం తీసుకుంటే మంచిది. తాజా పండ్లు, బాదాంలాంటి గింజలు తీసుకుంటే శరీరానికి పోషకాలు లభిస్తాయి.

విటమిన్ సీ అధికంగా ఉన్న పండ్లు తీసుకోవాలి..

శీతాకాలం రాగానే జలుబు, దగ్గు, జ్వరం లాంటి సీజనల్ వ్యాధులతోపాటు ఇతర రకాల వ్యాధులు పెరిగే అవకాశం ఉంది. విటమిన్ సీ, బీటా కెరోటిన్ అధికంగా ఉండే పండ్లు, కూరగా యలు తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగు తుంది. క్యాబేజి, గుమ్మడి, దానిమ్మ, బత్తాయి, ఉ సిరి, రేగు, స్ట్రాబెర్రి లాంటి వాటిలో ఈ విటమి న్స్ అధికంగా ఉంటాయి. ఈ సీజన్‌లో క్యారెట్, బొప్పాయి తింటే మంచిది. ఆకు కూరలు తీసు కుంటే ఐరన్ సహా శరీరానికి అవసరమైన విట మిన్స్ అధికంగా లభిస్తాయి.

రోగ నిరోధక శక్తి కోసం..

శీతాకాలంలో రోగ నిరోధక శక్తిని మెరుగుపర్చుకో వడం చాలా ముఖ్యం. విద్యార్థులు, ఉద్యోగులు ఈ నియమం తప్పక పాటించాలి. జనసంచారం ఎక్కువ గా ఉన్న ప్రాంతాల్లో ఎక్కువగా వ్యాధులు ప్రబలే అ వకాశాలు ఉంటాయి. కాబట్టి తప్పనిసరి జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే శరీరంలో రోగ నిరోధక శక్తి పె రుగుదలకు అవకాశం ఉంటుంది.

సూప్‌లు తీసుకోవాల్సిందే..



శీతాకాలం లో ఎలాంటి సూప్‌లు తీసు కోవాలంటే యాంటీ ఇన్‌ఫ్ల మేటరీ లక్షణా లు ఉన్న పుదీ నా, వెజిటబుల్ సూప్స్ తీసుకోవచ్చు. వాటికి కాస్త పసుపు, మిరియాలు తప్పనిసరిగా జోడించాలి. ఏ సీజ న్‌లో అయినా మంచినీరు ఎక్కువగా తీసుకుం టే చర్మం కాంతివంతంగా ఉండటంతోపాటు ఆ రోగ్యం కూడా బాగుంటుంది. కీరా లాంటివి తీ సుకుంటే కొంతమేర శరీరానికి అవసరమైన నీ టిని భర్తీ చేసుకునే అవకాశం ఉంది.

వెచ్చదనం కోసం..

శీతాకాలంలో ఆరోగ్యంతోపాటు మన శరీరానికి వేడిని కలిగించే పదార్థాలను తీసుకోవాలి. ఖర్జూరాలు, నువ్వులు, పాలు, మాంసం, చేపలు తినడం ఆరోగ్యాని కి మంచిది. వేర్లతో కూడిన కూరగాయలు బంగాళ దుంప, క్యారెట్, ఉల్లిపాయ, వెల్లుల్లి, అల్లం, ముల్లంగి, చిలకడదుంప లాంటివి కూడా తీసుకోవచ్చు. చల్లని కాలంలో శరీరం వెచ్చగా ఉండటానికి నియాసిన్ అధి కంగా ఉన్న పదార్థాలను తీసుకోవచ్చు. గుడ్లు, పాలు, వెన్న, పెరుగు, మజ్జిగలో నియాసిన్ అధికంగా ఉం టుంది.

అంటువ్యాధులు ఎదుర్కోవాలంటే..

సీజన్‌లో అంటువ్యాధులతో పోరాడే శక్తి కావాలం టే జింక్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలి. బచ్చ లికూరలో జింక్ సహా పలురకాల విటమిన్‌లు అధి కంగా ఉంటాయి. ఇవిగాక గుమ్మడి విత్తనాలు, నువ్వు లు, చేపలు, చికెన్, గుడ్లలో కూడా జింక్ అధికంగా ల భిస్తుంది.

మంచి ఆహారం తీసుకోవాలి..



శీతాకాలంలో పలు రకాల సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉండటంతో శక్తివం తమైన ఆహారం తీసుకోవాలి. ఎక్కువగా నీళ్లు తాగాలి. తా జా ఆకు కూరలతో పాటు కూ రగాయలు తినాలి. పోషకాహా ర నిపుణుల సలహాలు తీసుకుంటే ఇంకా మం చిది.

- డాక్టర్ అవినాష్, ప్రాథమిక ఆరోగ్యకేతంద్రం, బెజ్జూరు

ప్రభుత్వ ఆసుపత్రిపై ఎమ్మెల్యే నిర్లక్ష్యం

బెల్లంపల్లి, డిసెంబరు 13 (ఆంధ్ర జ్యోతి): బెల్లంపల్లిలోని ప్రభుత్వ ఆసుప త్రిపై ఎమ్మెల్యే నిర్లక్ష్యం వహిస్తున్నాడని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పేర్కొన్నారు. శుక్ర వారం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులను కలిసి మాట్లాడారు. వైద్య సౌక ర్యాలపై తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన ప్రజలు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వస్తున్నారని, ఇక్కడ మెరుగైన వైద్యం అందడం లేదని, చిన్నచిన్న సమస్యలకు కూడా మంచిర్యాల ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారన్నారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లు డిప్యూటేషన్‌పై వచ్చారని, రెగ్యులర్ డాక్టర్‌లను నియమిం చాలని, జనరల్ సర్జన్‌తో పాటు మరో గైనకాలజిస్టును, స్టాఫ్‌నర్సులను నియ మించాలన్నారు. అన్నిరకాల వైద్య పరిక రాలు, మందులు అందుబాటులో ఉంచా లన్నారు. పేరుకే వంద పడకల ఆసుపత్రి అని కానీఎటువంటి సౌకర్యాలు లేవన్నా రు. ఎమ్మెల్యే స్పందించి వైద్యులు, సిబ్బం దిని నియమించాలని, పరికరాలు, సౌక ర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు రామకృష్ణ, రాహుల్, బాపు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ సబ్‌స్టేష న్‌లో నెలవారీ మరమ్మతు పనుల్లో భాగంగా శనివారం పట్టణంలో ఉదయం 9నుంచి 11గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ లక్ష్మీరాజం ఒకప్రకటనలో తెలిపారు. విని యోగదారులు సహకరించాలని కోరారు.

ఎంబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

హాజీపూర్, డిసెంబరు 13 (ఆంధ్ర జ్యోతి): ఎంబీసీ మంత్రిత్వ శాఖను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహా నికి జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు వినతిపత్రం అందిం చారు. ప్రభుత్వం ఎంబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం సరైంది కాదన్నారు. ఇది బీసీ సమాజాన్ని మభ్య పెట్టడమే అవుతుందన్నారు. నాయకులు గుమ్ముల శ్రీనివాస్, అక్కల రమేష్, భీమ్‌సేన్,వేణుగోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

16, 17తేదీల్లో దీపాలంకరణ పోటీలు

శ్రీరాంపూర్, డిసెంబర్ 13(ఆంధ్రజ్యో తి): సింగరేణి వేడుకల్లోభాగంగా నస్పూర్ కాలనీలోని సేవాభవన్‌లో ఈనెల 16న సాయంత్రం 5గంటలనుంచి, 17న శ్రీరాం పూర్‌లోని ప్రగతిస్టేడియంలో సాయంత్రం 5గంటల నుంచి దీపాలం కరణ పోటీలు నిర్వహించనున్నట్లు డీజీఎం(పర్సనల్) పి అరవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈపోటీల్లో గెలుపొందిన మహిళలకు ఈనెల23న ప్రగతిమైదానంలో బహుమ తులు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

కాసిపేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : హైద్రాబాద్‌లో జనవరి 5,6,7తేదీల్లో జరిగే అఖిల భారత దళితహక్కుల ఉద్యమం జాతీయ మహా సభలను విజయవంతం చేయాలని కన్వీనర్ దాగం మల్లేష్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాం గంలో పొందుపర్చిన హక్కులు నేటికి దళితుల దరి చేరడం లేదన్నారు. దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టా లన్నారు. సభలకు దళితులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సభల పోస్టర్లను విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు డీఆర్ శ్రీధర్, కార్యదర్శి దేవి పోచన్న, నాయకులు నక్క వెంకటస్వామి, రవి, జాడి పోచన్న, బొంతల లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, గోపి, పులి శంకర్ , రాయలింగు , కుర్మ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ కోలావార్ సంక్షేమం కోసం నిరంతర పోరాటం



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య

బెజ్జూర్, డిసెంబరు 13(ఆంధ్ర జ్యోతి): ఆదివాసీ కోలావార్ సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఆదివాసీ కోలావార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య అన్నారు. శుక్ర వారం మండలకేంద్రంలో ఆదివాసీ కోలావార్ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన సమా వేశం లో ఆయన మాట్లాడారు. కోలాం లు మాకు శత్రువులు కారని అన్నారు. కోలాంల ఉపతెగ మన్నెవార్లని అన్నారు. మన్నెవార్లను గిరిజన జాతుల నుంచి తొలగించాలని అనడం అన్యాయం అన్నారు. కోలాం జాబి తాలో మన్నెవార్ల కులాన్ని తొలగించే కుట్రలు జరుగు తున్నాయన్నారు. ఆదవాసీ కోలావార్ల కోసం ప్రాణా లకు తెగించి కొట్లాడుతున్నానన్నారు. కోలాంలు మాపై దాడి చేసే ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఈనెల16న కోలాంలు ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నాల వల్ల అంతర్గతంగా కులాల మధ్య యుద్ధ ప్రమాదం ఉందన్నారు. పీవీటీజీ నుంచి మన్నెవార్లను తొలగించడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ రాష్ట్ర కమిటీనాయకులు సత్యక్క, నాయకులు బక్కయ్య, పోల్క వెకంటేష్, పెద్దల వెంకటి, సంతోష్, మానేపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



నస్పూర్ సీఈఆర్ క్లబ్‌లో మహిళలకు క్రీడాపోటీలు



క్రీడల్లో పాల్గొన్న మహిళలు

శ్రీరాంపూర్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నస్పూర్ కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో మహిళలకు బాంబ్ బ్లాస్ట్, టగ్‌ఆఫ్‌వార్, త్రోబాల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 23న ఆవిర్భావ వేడుకల్లో బహుమతులు ఇస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ నర్సయ్య, ఇండోర్ కెప్టెన్ తోట సురేష్, సేవా కార్యదర్శి కొట్టె జ్యోతి, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు

మందమర్రిటౌన్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఈనెల23న జరుగనున్న సింగరేణి ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పీఎం శ్యాంసుందర్ తెలి పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంస్థకు సంబంధించి సాధిస్తున్న ఉత్పత్తి, సంక్షేమం, తదితర అంశాలపై ముందుగా సీఎండీ సందేశం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈవేడుకలకు సంబంధించి ఆయాపోటీలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈనెల18న సీఆర్ క్లబ్‌లో మహిళలకు దీపాలం కరణ, ముగ్గుల పోటీలు, త్రోబాల్, తదితర పోటీలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా పర్యావ రణంతో అందంగా అలంకరించిన గృహాల ఎంపిక పోటీలు కూడా జరుగుతాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోటీలో పాల్గొనేవారు దీపాలంకరణకు సంబం ధించి 7013359316, అదేవిధంగా గృహాలపోటీలకు 9391781054ను సంప్ర దించాలని కోరారు. తినుబండారాల స్టాల్స్ ఏర్పాటు ఉంటుందని తెలిపారు.

కాంట్రాక్టు కార్మికులపై యాజమాన్యం వివక్ష



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

శ్రీరాంపూర్, డిసెంబర్ 13(ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు కార్మికులపై యాజమాన్యం వివక్ష చూపుతోందని సింగరేణి కాంట్రాక్టుకార్మిక సంఘం(ఎస్‌సీకేఎస్-సీఐటీయూ) రాష్ట్ర అధ్య క్షుడు దూలంశ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీరాం పూర్‌లో కన్వేయన్స్ డ్రైవర్ల సమావేశం ఆయన మాట్లాడారు. 2022సెప్టెంబర్‌లో జరిగిన ఒప్పం దాన్ని సింగరేణి యాజమాన్యం అమలు చేయ డం లేదన్నారు. ఉత్పత్తి, లాభాలవాటా పెంపులో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఎంతో ఉందన్నారు. కానీ వారికి శ్రమఫలాలను అందించడం లేదని ఆరోపించారు. వాటిని సాధించుకునేందుకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 23న నల్లబ్యాడ్జీలు, నల్లజెండాలతో నిర సన తెలపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డ్రైవర్ల పిట్‌కమిటీ అధ్యక్షుడు కాసిపేట రాజేశం, కోశాధికారి కలవేని సతీష్, తోకల రాజ్ కుమార్, సల్లూరి సురేష్, కుమార్, వినయ్, మల్లేష్, వెంకటేశ్,శశిధర్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

జీఎంను కలిసిన పిట్ కమిటీ సభ్యులు



జీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిటీ సభ్యులు

మందమర్రి టౌన్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): మందమర్రి జీఎం దేవేందర్‌ను శుక్రవారం జీఎం కార్యాలయ ఏఐటీయూసీ పిట్‌కమిటీ సభ్యులు కలిశారు. ఎన్నికైన కమిటీసభ్యులను బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ పరిచయం చేశారు. జీఎం మాట్లా డుతూ కార్యాలయ సిబ్బంది కోసం నూతన షెడ్‌నిర్మాణం చేపడతామ న్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, కార్మిక సంఘాల నాయకులు పారిశ్రామిక సంబంధా లకు తోడ్పడాలని తెలిపారు. కార్యక్రమంలో ఏరియాకార్యదర్శి భీమనాథుని సుదర్శన్, పిట్ కార్యదర్శి సృజన, గీతిక, రాములు, గౌస్, బింగి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన డ్రైవర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

మందమర్రి టౌన్, డిసెంబరు 13(ఆంధ్ర జ్యోతి): మందమర్రి ఏరియా వర్క్ షాపులో తొలగించిన డీవైఎస్ఈ వాహనానికి సంబంధి చిన కన్వేయర్‌డ్రైవర్ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరు లతో మాట్లాడుతూ ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధుల్లో నుంచి ఎలా తొలగి స్తారని అన్నారు. దీంతో అతని కుటుంబం రోడ్డున పడుతుందనే విషయాన్ని గమనించాలన్నారు. అతన్ని విధుల్లోకి తీసుకునేంతవరకు తమ యూనియన్ పోరాడుతుందన్నారు.

భద్రతా నియమాలను పాటించాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు భద్రతానియమాలను తప్పనిసరిగా పాటించాలని జనరల్‌మేనేజర్ (ఐఅండ్‌పీఎం) బత్తుల శ్రీనివాసరావు అన్నారు. 55వరక్షణ పక్షో త్సవాలను శుక్రవారం ఎస్ఆర్పీ1గనిపై ప్రారం భించారు. ముఖ్యఅతిథిగా ఆయనహాజరై మాట్లా డారు. బొగ్గుఉత్పత్తిలో భాగంగా పని చేస్తున్న ప్పుడు రక్షణను మరువరాదని పేర్కొన్నారు. రక్షణపై నిర్లక్ష్యంచేస్తే ప్రమాదాలు జరిగే అవ కాశం ఉందన్నారు. 50ఏళ్లచరిత్ర కలిగిన ఎస్ ఆర్పీ1లో ఎంతోమంది ఉద్యోగులు పనిచేశారని, భద్రతా నియమాలను పాటిస్తూ బొగ్గును వెలికి తీశారని గుర్తుచేశారు. అనంతరం గనిని ఆయన తనిఖీచేశారు. ఈ సంద ర్భంగా ట్రేడ్‌టెస్ట్‌లో ప్రతిభచూపిన ఉద్యోగులకు ఆయన స్వయంగా బహుమతుల అందించారు. కార్యక్రమంలో గ్రూపుఏజెంట్ వెంకటేశ్వర్లు, మేనేజర్ విజయ్‌కు మార్, ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి బాజీసైదా, రక్షణాధికారి రాజేశ్‌కుమార్, సంక్షేమాధికారి సాధన్, బ్రాంచ్‌సహాయకార్యదర్శి మోత్కూరి కొమురయ్య, పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్టాళ్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, డిసెంబర్ 13(ఆంధ్రజ్యోతి): ఈనెల 23న సింగరేణి డే సందర్భంగా ప్రగతి స్టేడియంలో వేడుకలు నిర్వహించనున్నామని, ఈసందర్భంగా తినుబండారాలు, ఆటబొమ్మ లు, ఇతరస్టాళ్ల ఏర్పాటు చేసుకునేవారు దర ఖాస్తులు సమర్పించాలని డీజీఎం (పర్సనల్) పి అరవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఈనెల18న సాయంత్రం 5గంటలలోపు తమ కార్యాలయంలో దర ఖాస్తులు అందించాలని ఆయన కోరారు.

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జైపూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జైపూర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ ఉండదని తెలిపారు.

హాజీపూర్, (ఆంధ్రజ్యోతి): హాజీపూర్ సబ్‌స్టేషన్‌లో పరిధిలో శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో సరఫరా ఉండదని తెలిపారు.

గర్మిళ్ల, (ఆంధ్రజ్యోతి): రాజీవ్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

నస్పూర్, (ఆంధ్రజ్యోతి): నస్పూర్‌లోని 33/11 కేవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నస్పూర్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

16న అసెంబ్లీ ముట్టడి

కన్నెపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): పలు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టనట్లు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మనోహర్ తెలిపారు. శుక్రవారం కన్నెపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ఎండమావిలా మారాయన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలను పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, యువత, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో యువత, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాజన్న, నరేష్, సిద్దార్థ, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక



మంచిర్యాల అర్బన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 14 నుంచి 16వరకు జరగనున్న ఎస్‌జీఎఫ్-19 రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు మంచిర్యాలలోని రాజీవ్‌నగర్ మోడల్ స్కూల్ విద్యార్థులు నిశాంత్, అమార్థ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బుచ్చన్న శుక్రవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఎస్‌జీఎఫ్ సెక్రెటరి బాబురావు, పీడీ సుదీప్, ఉపాధ్యాయులు అభినందించారు.

స్టేజ్ ఆర్టిస్ట్ నుంచి బుల్లితెర దాకా..

● నటనతో ఆకట్టుకుంటున్న గౌరీష్ ● పలువురు ప్రముఖుల ప్రశంసలు, అవార్డులు



పటాస్ షోలో గౌరీష్



యాంకరింగ్ చేస్తున్న గౌరీష్

మందమర్రిటౌన్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): యాంకర్‌గా, నటుడిగా, మిమిక్రీ ఆర్టిస్టుగా, వాఖ్యాతగా రాణిస్తున్నాడు మందమర్రికి చెందిన గౌరీష్. ఆల్‌ఇన్‌వన్ కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. స్టేజీలపై మిమిక్రీ ఆర్టిస్టుగా మొదలైన అతని ప్రస్థానం క్రమంగా పలు టీవీ షోలలో ప్రదర్శనలు ఇచ్చే స్థాయికి ఎదిగాడు గౌరీష్. సినీ ప్రముఖుల నుంచి మొదలుకొని రాజకీయ నాయకుల గొంతులను అనుకరించి మిమిక్రీ ఆర్టిస్టుగా రాణించాడు. పాటలకు అనుగుణంగా నృత్యాలు చేసేవాడు. మందమర్రిలోని రిథమ్ డాన్స్ గ్రూపులో కూడా యాంకర్‌గా వ్యవహరించాడు. అతడి గురువు సది ద్వారా మందమర్రికి చెందిన జబర్దస్త్ వెంకితో పరిచయం పెంచుకొని జబర్దస్త్‌లో చిన్న చిన్న వేషాలు వేసి ప్రశంసలు పొందాడు. జబర్దస్త్‌లో 40కిపైగా షోలలో వివిధ పాత్రలలో నటించాడు. పలు టీవీ షోలలో గౌరీష్ ప్రదర్శనలతో అందరిచేత శభాష్ అనిపించుకున్నారు. కామెడీ కిలాడీలు, రౌడీబేబీ, పటాస్ షోలలో నటించాడు. యాంకర్‌గా కూడా వ్యవహరించాడు.

పలు అవార్డులు అందుకున్న గౌరీష్...

టీవీ షోలలో నటించిన గౌరీష్ ఆయా సంస్థలు పలు అవార్డులతో సత్కరించారు. 2019లో కళాస్ఫూర్తి, 2022లో వరంగల్‌కు చెందిన కళానంది అవార్డు అంద జేశారు. వరంగల్ లయన్స్ క్లబ్ ద బెస్ట్ ఎంటర్‌టైనర్ యాంకర్ అవార్డును అందజేశారు.

ఇతర రాష్ట్రాల్లో కూడా ప్రదర్శనలు...

బుల్లితెరపై నటుడిగా రాణిస్తూనే బెంగుళూరు, జార్ఖండ్, ముంబైలలో కూడా ఆయన వివిధ ప్రదర్శనలు ఇచ్చాడు. కళాకారునిగా మిమిక్రీ ప్రదర్శనలు చేశాడు. ఇప్పటివరకు దాదాపు 3వేల పైగా షోలు చేశాడు.

సినిమాలో నటించాలనేదే కోరిక.. - గౌరీష్



సినిమాల్లో నటించాలని ఉంది. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నాను. ఏ స్థాయికి వెళ్లినా తాను పుట్టి పెరిగిన మందమర్రిని మర్చిపోను. మంచిర్యాల జిల్లా కళలకు, కళాకారులకు పుట్టినిల్లు. ఇక్కడ నుంచి ఎంతో మంది సినిమాలు, టీవీ షోలలో రాణిస్తున్నారు.

క్షణికావేశం.. తీరని శోకం

5వ పేజీ తరువాయి

ఇంట్లో నుం చి వెళ్లిపోయి ప్రేమ వివాహాలు చేసుకుని ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రియు రాలు మోసం చేసిందని ప్రియుడు, ప్రియుడు మోసం చేశాడని ప్రియురాలు ఆత్మహత్యలకు పాల్ప డుతున్నారు.

కొందరు స్టాక్ మార్కెట్, ఆన్‌లైన్ బెట్టింగ్, గేమ్స్‌లో అత్యాశకుపోయి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. షేర్ మార్కెట్‌లలో డబ్బులు వస్తాయని అధిక వడ్డీల కు స్థోమతను మించి అప్పు చేస్తున్నారు. పెట్టుబడు లు రాకపోవడంతో అప్పులు ఇచ్చిన వారు వేధిస్తుండడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. లోన్ యాప్ లలో అప్పులు తీసుకుని చెల్లించకపోవడంతో వారి వేధింపులతో మానసిక క్షోభకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

చావే పరిష్కారం కాదు



ప్రతీ సమస్యకు చావే పరిష్కారం కాదు. జీవి తంలో ఎలాంటి సమస్య వచ్చినా ధైర్యంగా ముందుకు సాగాలి. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశ పడి ఆన్‌లైన్ బెట్టింగ్, గేమ్స్, షేర్ మార్కెట్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు, నష్టాలు రావడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకుని ఇబ్బందులకు గురవుతున్నారు. కష్టపడే ఆలోచన చేసి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలి. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోకుండా కొద్దిసేపు ఆలోచించి ముందుకు వెళ్లాలి. లోన్ యాప్‌ల నిర్వాహకులు ఇతరులు ఎవరైనా వేధింపులకు గురి చేస్తే పోలీసులను సంప్రదించాలి.

- రవికుమార్, ఏసీపీ, బెల్లంపల్లి

బలహీనతలను పక్కనపెట్టి ముందుకు వెళ్లాలి..



ప్రతి ఒక్కరు బలహీనతలను పక్కన బెట్టి ధైర్యంగా ముందుకు వెళ్లాలి. ఇతరులతో పోల్చు కోవడం మానే యాలి. ఒత్తిడిని తగ్గించు కునేందుకు మంచి పోషకా హారం తీసుకుని వ్యాయామం, యోగా చేస్తే ఆరోగ్యంతోపాటు మంచి ఆలో చనలు వస్తాయి. అదే విధంగా ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఒంటరిగా ఉండ కుండా కుటుంబీకులు, స్నేహితులతో పంచుకోవాలి. క్షణికావేశంలో ఆత్మ హత్యలు చేసుకోవద్దు. చదువు మార్కుల కోసమే కాదని, విజ్ఞానం కోసమని తల్లిదండ్రులు అవ గాహన కల్పించాలి. ప్రాణాలు తీసుకోవడం సమ స్యలకు పరిష్కారం కాదు. ఆప్తులు ఉన్నారనే భరోసాను కల్పించాలి.

- కవిత, మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణురాలు, మంచిర్యాల

బోదకాలు వ్యాధి నివారణకు కృషి



వెల్గనూర్‌లో ఫైలేరియా రక్తనమూనాల సేకరణలో పాల్గొన్న వైద్యాధికారులు, సిబ్బంది

దండేపల్లి, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): బోదకాలు(ఫైలేరియా)వ్యాధి నివారణకు కృషి చేయాలని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ సునిల్‌కుమార్ కోరారు. ముందస్తు బోదకాలు వ్యాధి నివారణకు 20ఏళ్ల పైబడిన వారందరికి దండేపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వెల్గనూర్ గ్రామంలో గురువారం రాత్రి వైద్యాధికారి డాక్టర్ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వెల్గనూర్‌లో రక్త నమునాలు సేకరించారు. గ్రామంలో ఆరు బృందాలుగా ఏర్పాడి 20సంవత్సరాల పైబడిన 311 మంది రక్తనామునాలను సేకరించారు. ఏడి నాగయ్య, ఎస్‌యువో నామ్‌దేవ్, హెల్త్ సూపర్‌వైజర్లు రాజారెడ్డి, పోసాని, శాంతకుమారి, విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ నాయకులు

భీమిని, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు గడ్డం రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఖర్జీభీంపూర్‌లో పంట పొలాలను పరిశీలించి వారు మాట్లాడారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీపై చుక్కలు చూపించిన రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి రైతులపై చిన్నచూపు చూస్తుందన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలన్నారు. ఏ. రాజేష్, పి.తుకారాం, ఎం.సత్తయ్య, ఆర్. తిరుపతి, లక్ష్మయ్య, బాపు, భీరయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత, ఆర్డీవో హరికృష్ణ

బెల్లంపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లిలో సీఈవో గురుకుల పాఠశాలలో శుక్రవారం సీఎం కప్ పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, ఆర్డీవో హరికృష్ణలు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, క్రీడా రంగాలకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. క్రీడాకారులు లక్ష్యం దిశగా ముందుకు సాగే విధంగా క్రీడలు ఆడాలన్నారు. మాజీ మార్కెట్ కమిటీ కారుకూరి రాంచందర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ మహేందర్, ఎంఈవో పోచయ్య, మహేశ్వర్‌రెడ్డి, సీఈవో ప్రిన్సిపాల్ శ్రీధర్, సీఐ దేవయ్య, కౌన్సిలర్ అస్మాషేక్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి సర్వేను పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్

చెన్నూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): అంగ్రాజ్‌పల్లి గ్రామంలోని పీహెచ్‌సీని శుక్రవారం స్టేట్ అబ్జర్వర్ డాక్టర్ సాగర్ పరిశీలించారు. కుష్టు వ్యాధి సర్వే ఎంత రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీలో సిబ్బంది పని తీరు, రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారని ఓపీ రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. గ్రామాల్లో కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డీపీ ఎంవో రాఘవయ్య, వైద్యులు సత్యనారాయణ, స్పందన, సీహెచ్‌వో వెంకటేశ్వర్, సబ్ యూనిట్ అధికారి జగదీష్ ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

చెన్నూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం వీఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్, ఆన్‌లైన్ యాప్ అందజేస్తున్నట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం చెన్నూరు గ్రంథాలయంలో నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. పలువురు అభ్యర్థులు గ్రంథాలయంలోని సమస్యలు ఆయనకు విన్నవించారు. గ్రంథాలయంలో ఇన్వర్టర్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఎమ్మెల్సీగా తాను గెలిచిన తర్వాత నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం ప్రైవేటు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. న్యాయవాదులను కలిశారు. ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, గౌరవాధ్యక్షుడు దేవన్న, అసోసియేట్ అధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు ఖంరొద్దీన్, శ్రీనివఆస్, జగన్‌మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, ఇష్తేఖర్ ఆలీ, అశోక్, సంతోష్ పాల్గొన్నారు.



నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న నరేందర్‌రెడ్డి

భూముల నుంచి వెళ్లగొట్టే కుట్రలు మానుకోవాలి



మాట్లాడుతున్న సంకె రవి

కాసిపేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కొత్త తిర్మలాపూర్‌లోని ఆదివాసీ గిరిజనుల భూములను లాక్కొనే కుట్రలను మానుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. శుక్రవారం కొత్త తిర్మలాపూర్‌లో పర్యటించి విలేకరులతో మాట్లాడారు. కార్పొరేట్ సంస్థల సంపాదన కోసమే ఆదివాసీల భూములను లాక్కుని వారి జీవనోపాధిని దెబ్బతీసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. అర్హులైన ఆదివాసీల భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేవాపూర్ సిమెంటు కంపెనీ విస్తరణ పేరుతో ప్రభుత్వం, అధికారులు ఆదివాసీల భూములను కంపెనీ యాజమాన్యానికి తాకట్టు పెట్టడం బాధాకరమన్నారు. గిరిజనులు టేకం శంకర్, రాములు, భీంబాయి, గంగుబాయి, రాజు, భీంరావు పాల్గొన్నారు.

అమృత కలశం అందజేత

దండేపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన నిరుపేద వృద్ధురాలైన మంద బాలమ్మకు సత్యసాయిభజన మండలి ఆధ్వర్యంలో శుక్రవారం అమృత కలశం అందజేశారు. అల్లంల చెన్నమల్లు-రామక్క దంపతుల కుమారుడు నరేష్-పావనిల కూతురు నామకరణం సందర్భంగా 2 నెలలకు సరిపడ సరుకులతో కూడిన అమృత కలశాన్ని అందజేశారు. రాపర్తి రాజన్న, సాయిరాం, కుమారస్వామిగౌడ్, రాజన్న, గడికందుల లచ్చన్న, రామగిరి ప్రేమ్‌సాగర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఉత్సవాలు

తాండూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేచిని గ్రామంలోని శివకేశవ ఆలయంలో ఈ నెల 14 నుంచి 15 వరకు వేంకటేశ్వర కల్యాణ మహోత్సవాలను నిర్వహిస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

చదివిన బడిలో ఉపాధ్యాయులుగా..

● ఆనందం వ్యక్తం టీచర్లు

బెల్లంపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : చదువుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయులుగా బోధించడం ఓ మధురానుభూతి.. చదువుకున్న చోటే గురువుగా పనిచేసే అదృష్టం అందరికి వరించదు. అటువంటి అవకాశం లభించడం చాలా అరుదు. కొందరు ఉపాధ్యాయులకు చదువుకున్న బడిలోనే ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధించే అవకాశం దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవం రోజు మాత్రమే విద్యార్థులకు అదే పాఠశాలలో పాఠాలు బోధించే అవకాశం ఉండగా... ఈ టీచర్లకు రోజు బోధించే అవకాశం దక్కింది.

-నాడు విద్యార్థులుగా...
నేడు ఉపాధ్యాయులుగా...

ప్రభుత్వ పాఠశాలల్లో కష్టపడి చదివారు. ఉద్యోగం సాధించాలని అహర్నిషలు కష్టపడ్డారు. చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఉద్యోగం రావడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఉన్నత స్థితికి మార్గాలను సులువు చేస్తూ మరో వైపు మేము ఇదే పాఠశాలలో చదివి ఉపాధ్యాయులుగా రాణిస్తున్నామని విద్యార్థులను చదువులో ప్రోత్సహిస్తున్నారు.



చదువుకున్న పాఠశాలలోనే విద్యార్థులకు పాఠాలను బోధిస్తున్న ఉపాధ్యాయుడు

చదువుకున్న రోజులు గుర్తుకు వస్తాయి



తాండూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యా యుడిగా విధులు నిర్వహిస్తున్నా. ఇంగ్లీష్ సబ్జెక్టు బోధిస్తున్నాను. ఇదే పాఠశాలలో 1984లో పదో తరగతి పూర్తి చేశాను. ఇంటర్ బెల్లంపల్లి ప్రభుత్వ కళాశాలలో, డిగ్రీ మంచిర్యాల ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేశాను. 1998 డీఎస్సీలో ఎస్జీటీగా ఉద్యోగం సాధించాను. 2009లో స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ వచ్చింది. చదువుకున్న పాఠశాలలోనే ప్రస్తుతం విద్యార్థులకు పాఠాలను బోధించడం ఆనందంగా ఉంది. పాఠశాలకు వెళితే చదువుకున్నప్పటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయి.

- మాసాడి సత్యనారాయణ, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తాండూర్

చదువుకున్న బడిలో బోధించడం సంతోషంగా ఉంది



పట్టణంలోని బజార్ ఏరియా జెడ్పీహెచ్ఎస్ పాఠశాల లో 5 నుంచి 10వతరగతి వరకు చదువుకున్నా. పదో తరగతి 1994-95లో పూర్త య్యింది. అనంతరం ఇంటర్, డిగ్రీని పట్టణంలోని జూనియర్, డిగ్రీ కళాశా లల్లో చదివాను. అనంతరం పీజీ ఖమ్మంలో, బీఈడీ ఆదిలాబాద్‌లో పూర్తి చేశాను. 2003లో డీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వ ఉపాధ్యాయుడి గా ఎంపికయ్యాను. నేను చదువుకున్న పాఠశాలలో ప్రస్తుతం ఉపాధ్యాయుడిగా పాఠాలను బోధిస్తున్నాను. పది సంవత్సరాల పాటు నేను చదివిన పాఠశాలలోనే పని చేశాను. అనంతరం బదిలీల్లో భాగంగా వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లాను. మళ్లీ రెండు సంవత్సరాల నుంచి నేను చదువుకున్న పాఠశాలలో పని చేయడం సంతోషంగా ఉంది.

- కె. సత్యనారాయణ, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, బెల్లంపల్లి

చదువుకున్న కళాశాలలోనే ప్రిన్సిపాల్‌గా



పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీ. బెల్లంపల్లిలోని సీఎస్ఐ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివాను. ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేశాను. డిగ్రీ బెల్లంపల్లిలో, నిజామాబాద్‌లో ఎం.కాం, ఈ కామర్స్ పూర్తి చేశాను. విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ యాదగిరి పర్యవేక్షణలో ముద్ర అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశాను. 2008లో కాంట్రాక్టు డిగ్రీ లెక్చరర్‌గా ఉట్నూరు, చెన్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహించాను. 2018లో నేను చదువుకున్న బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ట్రాన్స్‌ఫర్ అయ్యాను. 2023లో రెగ్యులర్ అయ్యాను. ప్రస్తుతం నేను చదువుకున్న కళాశాలలోనే ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న.

- కాంపల్లి శంకర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, బెల్లంపల్లి

ఈ అదృష్టం అందరికి రాదు



నేను పట్టణంలోని టేకుల బస్తీ ప్రభుత్వ పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి వరకు చదువుకు న్నాను. ఇంటర్, డిగ్రీ బెల్లంపల్లి ప్రభుత్వ కళాశాలలో చదివాను. 2001లో డీఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించాను. 13 సంవత్సరాలుగా నేను చదువుకున్న ఇదే పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేయడం సంతోషంగా ఉంది. కరాటే, తైక్వాండో పోటీల్లో ఎంతో మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి గెలవడానికి కృషి చేస్తున్నాను. ఇక్కడే పీడీగా పదోన్నతి పొందడం సంతోషాన్ని ఇచ్చింది.

- కిన్నెర పద్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు, బెల్లంపల్లి

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కుమరం భీం జిల్లా వార్తలు

8

శనివారం 14 డిసెంబరు 2024

జన్కాపూర్ వాసులకు
అందని 'భగీరథ' నీరు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 13: జన్కాపూర్ పోలీసుస్టేషన్ వెనుకగల కాలనీవాసులకు మిషన్ భగీరథనీరు అందడంలేదు. అధికారులు కేవలం పైపులైన్ వేసి విడిచిపెట్టినట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. తమకు భగీరథనీరు అందించాలని ఇటు ఇంజనీరింగ్ అధికారులకు, అటు మున్సిపల్ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా తమకు భగీరథనీరు అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

జర్నలిస్టుల భద్రతకు
ప్రత్యేక చట్టం రూపొందించాలి



కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం సమర్పిస్తున్న జర్నలిస్టులు

ఆసిఫాబాద్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేకచట్టం రూపొందించాలని టీయూడబ్ల్యూజే జిల్లాఅధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. శుక్రవారం జిల్లాకమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీడియా ప్రతినిధులపై సినీనటుడు మోహన్‌బాబు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. రోజురోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగుతు న్నాయని వాటిని అరికట్టేందుకు జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం రుపొందించాలని డిమాండ్‌చేశారు. మోహన్‌బాబుపై హత్యానేరం కింద కేసు నమోదు చేసి ఇలాంటి సంఘటనలు పునారవృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్ వెంకటేష్‌దోత్రేకు వినతిపత్రం అందజే శారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రకాష్‌గౌడ్, బిక్కీజీ, వారణాసి శ్రీనివాస్‌రావు, తారు, రాధాకృష్ణచారి, రమేష్, తిరుపతి, రాజు, శ్రీనివాస్, మిలింద్‌కుమార్, మోహిన్, సాయి, రవి, నరేష్, నగేష్ పాల్గొన్నారు.

త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం



టీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నగునూరి శేఖర్‌ను సన్మానిస్తున్న జర్నలిస్టులు

ఆసిఫాబాద్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలో తీపికబురు అందుతుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నగునూరి శేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయనను టీయూడబ్ల్యూజే జిల్లాకమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్లస్థలాలు, హెల్త్‌కార్డుల సమస్య పరిష్కారమవుతాయన్నారు. త్వరలో సీఎం, మీడియా అకాడమీ చైర్మన్ దీనిపై ప్రకటన చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. త్వరలో గ్రామీణ విలేఖరుల కోసం ప్రత్యేక శిక్షణశిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లాఅధ్యక్షుడు అబ్దుల్‌రహమాన్, నాయకులు ప్రకాష్‌గౌడ్, తిరుపతిచారి, శ్రీను, బిక్కాజీ, తారు, రమేష్, రాధాకృష్ణచారి, హస్నన్, విజయ్, సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బట్టుపల్లి-అందవెల్లి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

కాగజ్‌నగర్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలంలోని బట్టుపల్లి-అందవెల్లి రోడ్డు గుంతలమయంగా మారడంతో కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసుసొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తాత్కాలిక మరమ్మతులను చేపట్టారు. రోడ్డు గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడంతో తన సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణపతి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన మైనారిటీ పాఠశాల విద్యార్థులు

కాగజ్‌నగర్ టౌన్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): సీఎం కప్ మండల స్థాయి పోటీల్లో తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల బాలురు-1 విద్యార్థులు ప్రతిభకనబరిచారు. స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు చెందిన 14మంది విద్యార్థులు జిల్లాస్థాయికి అర్హత పొందారు. పాఠశాల నుంచి 14మంది హాజరు కాగా వారంతా జిల్లాస్థాయికి ఎంపికవ్వడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు రోమి ప్రతిభ, పీఈటి రాజశేఖర్, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు భవిష్యత్తులోనూ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణించాలని కోరారు.



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం రోమి ప్రతిభ

చలి పంజా..

- పడిపోయిన ఉష్ణోగ్రతలు
- వణికిపోతున్న ఏజెన్సీ వాసులు
- నెగళ్లతో ఉపశమనం పొందుతున్న గ్రామీణులు
- ఉదయం తొమ్మిది దాటినా బయటకు రాని జనం
- సిర్పూర్(యు)లో 8.3డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత



ఆసిఫాబాద్‌లో కమ్మేసిన పొగమంచు



చలిమంటలు కాగుతున్న ఏజేన్సీ గ్రామ ప్రజలు(ఫైల్)

ఆసిఫాబాద్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): అడవుల జిల్లా కుమరం భీం ఆసిఫాబాద్‌లో చలి పంజా విసురుతోంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా మళ్లీ పడిపోవడంతో జనాలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఫెంజల్ తుఫాన్ ప్రభావంతో వారంరోజుల పాటు ఉష్ణోగ్రతలు పెరిగినప్పటికీ మళ్లీ ఒక్కసారిగా పడిపోవడంతో చలికి వణికిపోతున్నారు. నాలుగైదు రోజులుగా ఉష్ణోగ్రతలు క్రమేపీ తగ్గుతూ వస్తు న్నాయి. శుక్రవారం జిల్లాలో సిర్పూర్(యు) మండలంలో రాష్ట్రంలోనే 8.3డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. చిన్నారులు, వృద్ధులు చలి నుంచి రక్షణ పొందేందుకు నానా తంటాలు పడుతున్నారు. సాయంత్రం 5దాటితే జనాలు బయటికి రావడం లేదు. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ముఖ్యంగా అడవులు అధికంగా ఉన్న మండలాలైన తిర్యాణి, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, బెజ్జూరు, చింతలమానెపల్లి, పెంచికలపేట, దహెగాం, కౌటాల, సిర్పూర్(టి), ఆసిఫాబాద్ ప్రాంతాల ప్రజలు చలి నుంచి రక్షణ పొందేందుకు షటర్లు, జర్కిన్‌లు ధరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చీకటైతే చాలు ఇళ్ల ముందు నెగళ్లు ఏర్పాటు చేసుకుని కాలం వెళ్లదీస్తున్నారు. చలితీవ్రత గతంలో ఎప్పుడూ లేనంతగా కనిపిస్తుండడంతో రానున్న రోజుల్లో ఈ తీవ్రత ఏసాయిలో ఉంటుందోనన్న ఆందోళన జిల్లావాసుల్లో వ్యక్తమవుతోంది. నిజానికి ఆసిఫాబాద్ ప్రాంతంలో చలితీవ్రత ఎక్కువగానే ఉంటుంది. కానీ ఈసారి సీజన్ ఆరంభం నుంచే చలిపంజా విసురుతుండడంతో జిల్లా కేంద్రంతోపాటు కాగజ్‌నగర్ డివిజన్ కేంద్రం చీకటిపడితే చాలు జనాలు లేక బోసిపోతోంది. ఉదయం 9దాటితే కానీ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు పరిస్థితి ఒకింత దయనీయంగా మారింది. తెల్లవారు లేవగానే పొలం పనులకు వెళ్లే రైతులు, పాలు పోసే వ్యాపారులు, పేపర్ బాయ్స్, వాకర్స్ చలిబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అరకొర వసతుల నడుమ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు చలితీవ్రతకు వణికిపోతున్నారు. సరిపడా దుప్పట్లు, రగ్గులు లేక నిద్రలేమి వేదిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక వసతిగృహాల్లో తలుపులు, కిటికీలు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలితీవ్రత ఒక్కసారిగా పెర గడంతో వైద్యులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు రక్షణ లేకుండా చలిలో బయటకు వెళ్లితే శ్వాసకోస సంబంధిత ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు..

జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వారం రోజులు క్రితం తుపాను ప్రభావంతో చలి తీవ్రత తగ్గి కాస్తంత ఉష్ణోగ్రతలు పెరిగాయి. నాలుగు రోజులుగా తిరిగి ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జిల్లా ప్రజలు వణికిపోతున్నారు. నాలుగు రోజులుగా ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఈ నెల 10న 10.5డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా 11న 9.7, 12న 7.3, శుక్రవారం 8.3డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

స్వెటర్లు, జర్కిన్‌లకు పెరిగిన గిరాకీ..

చలి తీవ్రత పెరగడంతో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాలతోపాటు ఆయా మండలకేంద్రాల్లో స్వెటర్లు, జర్కిన్‌లకు గిరాకీ పెరిగింది. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలితీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శరీరక్షణ కోసం స్వెటర్లు, జర్కిన్‌లు, మఫ్లర్లు, చేతి తొడుగులు తదితరాల కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఒక్కసారిగా ఉన్ని దుస్తుల గిరాకీ పెరిగింది.

ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల వినూత్న నిరసన



మోకాళ్లపై నిలుచుని నిరసన తెలుపుతున్న ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు

ఆసిఫాబాద్, డిసెంబరు 13: న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ సమగ్రశిక్ష ఉద్యోగులు చేపడుతున్న సమ్మె శుక్రవారం నాటికి నాలుగవ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ దీక్షా శిబిరంలో మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సంఘం జిల్లాఅధ్యక్షురాలు శృతిక మాట్లాడుతూ సమగ్రశిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని అప్పటివరకు పేస్కేల్ అమలు చేయాలన్నారు. ప్రతిఉద్యోగికి జీవితబీమా రూ.10లక్షలు, ఆరోగ్య బీమా రూ.10లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. పదవీవిరమణ చేస్తున్న ఉద్యోగులకు రూ.25లక్షలబెనిఫిట్స్ అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగులు సంతోష్, అనూప్, సందీప్, నలంద, అరుణ, సుమలత, మోహన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు యువక మండలి ఎన్నిక

కాగజ్‌నగర్ టౌన్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌పట్టణ మున్నూరుకాపు యువక మండలి కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. సంఘం సిర్పూరు తాలూకా అధ్యక్షుడు కలికోట రమణయ్య, ప్రధానకార్యదర్శి ఎమ్మాజి సంతోష్, యువక మండలికమిటీ అధ్యక్షుడు జవాజీ సంతోష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ యువక మండలి కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా ఒల్లాల రాజ్‌కుమార్, గుమ్మడి నవీన్, ప్రధానకార్యదర్శిగా రాపల్లె ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా మరిశెట్టి సురేష్, సంస్థకార్యదర్శిగా గోపిశెట్టి తిరుపతి, ప్రచార కార్యదర్శులుగా సిద్దంప్రణయ్, బోరె ఆకాశ్, పూదరి సాయితోపాటు కస్తూరి రవికిరణ్, జవాజి మల్లికార్జున్, ఉప్పరి సాయికుమార్, బండి మనీష్‌ను ఎన్నుకున్నారు.

గ్రూపు-2 పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు



మాట్లాడుతున్న ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు

ఆసిఫాబాద్, డిసెంబరు 13(ఆంధ్ర జ్యోతి): జిల్లాలో ఈనెల 15,16తేదీల్లో జరుగనున్న గ్రూపు-2 పరీక్షలకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు నిర్వ హించాలని ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో పరీక్షల నిర్వ హణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసుఅధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపు-2 పరీక్షల కోసం జిల్లాలో 18పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా కేంద్రాల వద్ద బీఎన్‌ఎస్‌ఎస్ 163సెక్షన్‌ను విధించామన్నారు. ఈసెక్షన్ ఈనెల16న రాత్రి 8గంటల వరకు అమలులో ఉంటుందన్నారు. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూం నుంచి ప్రశ్నపత్రాలను సేకరించడం మొదలు తిరిగి ఓఎంఆర్ షీట్లను చేర్చేవరకు బందోబస్తు నిర్వహించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రా నికి రెండుగంటల ముందే చేరుకోవాలన్నారు. బయోమెట్రిక్ విధానంతో అభ్యర్థుల హాజరు నమోదు చేయాలన్నారు.

అభ్యర్థులందరినీ క్షుణ్ణంగా తనిఖీచేసి పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ ప్రభాకర్‌రావు, డీఎస్పీలు కరుణాకర్, రామనుజం, సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

గ్రూపు-2 పరీక్షల కోసం ఏర్పాటు చేయాలి



పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి వస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఆసిఫాబాద్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రూపు-2 పరీక్షల కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 18పరీక్ష కేంద్రాలలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, అదనపుకలెక్టర్ దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 15, 16తేదీల్లో జరుగనున్న గ్రూపు-2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి పర్యవేక్షించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి గంటముందే చేరుకోవాలన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయల న్నారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



చెక్కును పంపిణీ చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని డీసీసీఅధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం మండలం లోని బూర్గుడ గ్రామానికి చెందిన సాయికిరణ్‌కు మంజూరైన రూ.8వేలచెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, పార్టీ మండలఅధ్యక్షుడు మసాదే చరణ్, నాయకులు డాక్టర్ రమేష్, శంకర్, అసాద్, ఆసీఫ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చోర్‌పల్లిలో 'ఇందిరమ్మ' ఇంటింటి సర్వే



చోర్‌పల్లిలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ఆసిఫాబాద్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలంలోని చోర్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటింటి సర్వేను చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి తిరుపతి ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల మాజీఅధ్యక్షుడు చిట్ల నారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా లబ్ధిదారులను గుర్తించి ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం అందించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీసభ్యులు రోమాజీ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులపై దాడి అమానుషం

బెజ్జూరు, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): సినీనటుడు మోహన్‌బాబు పాత్రికేయులపై దాడిచేయడం అమానుషమని తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని పాత్రికేయులు డిమాడ్‌చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ భీమ్లానాయక్‌కు పాత్రికేయులు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేకచట్టం రూపొందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు మోహన్, మహేష్, శ్రీనివాస్, తిరుపతి, జావిద్‌అలీ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



బెజ్జూరులో వినతిపత్రం అందజేస్తున్న విలేకరులు

కొండెక్కిన కోడి గుడ్డు..

- రూ.7.50కు చేరిన గుడ్డు ధర



వాంకిడి, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కోడి గుడ్డు ధర కొండెక్కింది. ఎన్నడూలేని విధంగా ధర రూ.7.50కు చేరింది. శీతాకాలంలో గుడ్డు ధర పెరగడం సాధారణమే అయినప్పటికీ ఇంత స్థాయిలో పెరగడం అరుదని ఇటు వినియోగదారులు అటు వ్యాపారులు అంటున్నారు. ఈనెలలో క్రిస్మస్, ఆంగ్ల సంవత్సరం ఆరంభవేడుకలు ఉన్నాయి. ఈ క్రమంలో కేకులను అధికంగా తయారు చేస్తారు. కేకుల తయారీలో కోడిగుడ్డు వినియోగం ఎక్కువగా ఉంటుంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో కోడిగుడ్డు వినియోగం పెరిగింది. ప్రభుత్వపాఠశాలల్లో మధ్యాహ్నబోజనం, అంగన్‌వాడీకేంద్రాలు, వసతిగృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు ఆహారంలో గుడ్డును తప్పనిసరి చేశారు. దీంతో గుడ్డుకు డిమాండ్ పెరిగింది. హోల్‌సెల్ వ్యాపారులు రూ.6.70కు విక్రయిస్తుండగా దుకాణదారులు రూ.7.50కు అమ్ముతున్నారు. గుడ్డు ధరలు కొద్ది నెలలుగా క్రమంగా పెరుగుతుండడంతో పౌల్ట్రీ వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూ లేనంతగా ధరలు పెరగడం తమకు కొంత కలిసి వచ్చిందని అంటున్నారు.

పేపర్ ప్లేట్స్‌తో మహిళల ఆర్థికాభివృద్ధి

- గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్థిక తోడ్పాటు
- లాభాల బాటలో మహిళలు



పేపర్ ప్లేట్స్ తయారు చేస్తున్న మహిళా సమాఖ్య సభ్యురాలు



సిర్పూర్(టి), డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహిళా సంఘాల సభ్యులు పేపర్ ప్లేట్ తయారీతో ఉపాధి పొందుతున్నారు. గ్రామీణపేదరిక నిర్మూలన సంస్థ మహిళలు ఆర్థికంగా స్వయంసహాయక సంఘాల ద్వారా ఉపాధి పొందాలన్న లక్ష్యంతో మండలంలోని 495ఎస్‌హెచ్‌జీ(సెల్ఫ్‌హెల్ప్ గ్రూపు) గ్రూపులను ఏర్పాటు చేశారు. వీటిలో 24 వీఓఏ(విలేజ్ ఆర్గనైజింగ్ ఆఫీసర్స్), 5800మంది సభ్యులున్నారు. వీరికి మండల సమాఖ్య ద్వారా రూ.4.60లక్షలతో కుటీరపరిశ్రమను ఏర్పాటుచేశారు. అందులో పేపర్‌ప్లేట్ తయారీ పరిశ్రమ నెలకొల్పారు. ఇందులో పేపర్‌ప్లేట్లు తయారుచేసే యంత్రాలు, సరుకులు, పేపర్ కటింగ్‌మిషన్ తదితర వాటిని సమకూర్చారు. దీంతో సమాఖ్య సంఘం మహిళలు రోజువారీగా 500 నుంచి 1000పేపర్‌ప్లేట్స్ తయారు చేస్తున్నారు. వాటిని మార్కెట్‌లో చిరువ్యాపారులకు, పెళ్లిళ్లకు, శుభకార్యక్రమాలకు సరఫరా చేస్తున్నారు. దీంతోవారికి ఆర్థికంగా ఉపాధి లభిస్తున్నది. ఆయా మహిళా సంఘాల సభ్యులు అక్కడితో ఆగకుండా మండలంలో పేపర్ ప్లేట్స్ తయారు చేసుకునే సంస్థలకు ముడి సరుకును కూడా సరఫరా చేస్తామని పేర్కొంటున్నారు. పేపర్ ప్లేట్లు తయారు చేయాలనుకునే మండలవాసులు నేరుగా వస్తే వారికి మార్కెట్ కన్నా తక్కువ ధరకు ముడిసరుకు ఇస్తామంటున్నారు. అంతేగాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే ఏకరూప దుస్తులను కుట్టి సరఫరా చేశారు. ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారు. ఈరంగంలో కూడా ఎవరైనా కట్టు శిక్షణ పొందాలనుకునే ఆసక్తిగల యువతులు, మహిళలకు శిక్షణ సైతం ఇస్తామని మండలసమాఖ్య సభ్యులు పేర్కొంటున్నారు.

వెయ్యి నుంచి 15వందల పేపర్‌ప్లేట్లు తయారీకి రామెటీరియల్‌కు రూ.15నుంచి 20వేల ఖర్చు వస్తుంది. మార్కెట్‌లో వీటిని విక్రయిస్తే రూ.10నుంచి 15వేల ఆదాయం వస్తుంది. దానిని గ్రామ సమాఖ్య పొదుపు ఖాతాలో జమ చేస్తారు. మొత్తం సభ్యులు ఎనిమిది మంది. ఒక నెలలో 1500 నుంచి 2000వరకు ప్లేట్లు తయారు చేస్తామంటున్నారు.

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు..
- దుర్గయ్య, ఏపీఎం, సిర్పూర్(టి)



పేపర్‌ప్లేట్ తయారీతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. తయారు చేసిన సరుకును మండలంలోని కిరాణదుకాణాలు, పెళ్లిళ్ల, ఇతర శుభకార్యాలకు విక్రయిస్తున్నాం. ఎవరికైనా పేపర్ ప్లేట్ ముడిసరుకు కావాలన్నా మార్కెట్ రేట్ కంటే తక్కువకే సప్లై చేసి ఆదాయం ఆర్జిస్తున్నాం.

ఐకేపీ సిబ్బందికి వేతనాలు ఇస్తున్నాం..
- లక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు



పేపర్ ప్లేట్స్ తయారీతో వచ్చే లాభాలతో ఐకేపీ కార్యాలయ సిబ్బంది అయిన అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్‌కు జీతాలు ఇస్తున్నాం. మిగిలిన డబ్బులను పొదుపు చేస్తున్నాం. మరిన్ని కుటీరపరిశ్రమలు ఏర్పాటుచేసి మరింత మందికి ఉపాధి, ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తాం.